మీ వార్త మాకు పంపండి: 92949 92992

01.06.2024 | కరీంనగర్, జగిత్యాల, పెద్దపల్లి, సిరిసిల్ల

సంపుటి 01 | సంచిక 52

TELANGANA CAPITAL EVENING EDITION

# తెలంగాణ క్యాపిటల్

నిజం.. నిజాయితీ.. నిబద్ధత

TELANGANA CAPITAL NEWS

సాయంకాల పత్రిక www.telanganacapitalnews.com

పేజీలు 5



# అంజన్న క్షేత్రం కాషాయమయం

లక్షలాది భక్తులతో కిటకిటలాడిన ఆలయం








(తెలంగాణ క్యాపిటల్ న్యూస్, కొండగట్టు)

హనుమాన్ జయంతి సందర్భంగా జగిత్యాల జిల్లా కొండగట్టులోని ప్రసిద్ధ పుణ్యక్షేత్రం భక్తులతో కిటికిటలాడుతోంది. రామనామ స్మరణతో ఆలయ పరిసరాలు మారుమోగుతున్నాయి. దీక్షా విరమణ చేసేందుకు రాష్ట్ర నలుమూలల నుంచి తరలి వచ్చిన మాలధారులతో కొండగట్టు కాషాయమయంగా మారింది. అంజన్న క్షేత్రంలో పెద్ద హనుమాన్ జయంతి ఉత్సవాలు వైభవంగా సాగుతున్నాయి. గురువారం ఉత్సవాలు ప్రారంభం కాగా, నేడు అంజన్న జయంతి కావడంతో అర్ధరాత్రి నుంచే స్వామి వారిని దర్శించుకోడానికి భక్తులు పోటెత్తారు. మాలధారులు దీక్షా విరమణ చేసి మొక్కులు చెల్లించుకుంటున్నారు. భారీగా తరలి వచ్చిన భక్తులతో ఆలయ పరిసరాలు కిక్కిరిసిపోయాయి. సుమారు 2 లక్షల మంది దీక్ష విరమణ చేసినట్టు అధికారులు తెలిపారు. కలెక్టర్ షేక్ యాస్మిన్ బాషా ఉత్సవాలను, ఏర్పాట్లను పరిశీలించారు.





# కొండగట్టు కాషాయమయం

(తెలంగాణ క్యాపిటల్ న్యూస్, కొండగట్టు) హనుమాన్ జయంతి సందర్భంగా జగిత్యాల జిల్లా కొండగట్టులోని ప్రసిద్ధ పుణ్యక్షేత్రం భక్తులతో కిటికిటలాడుతోంది. రామనామ స్మరణతో ఆలయ పరిసరాలు మారుమోగుతున్నాయి. దీక్షా విరమణ చేసేందుకు రాష్ట్ర నలుమూలల నుంచి తరలి వచ్చిన మాలధారులతో కొండగట్టు కాషాయమయంగా మారింది. అంజన్న క్షేత్రంలో పెద్ద హనుమాన్ జయంతి ఉత్సవాలు వైభవంగా సాగుతున్నాయి. గురువారం ఉత్సవాలు ప్రారంభం కాగా, నేడు అంజన్న జయంతి కావడంతో అర్ధరాత్రి నుంచే స్వామి వారిని దర్శించుకోడానికి భక్తులు పోటెత్తారు. మాలధారులు దీక్షా విరమణ చేసి మొక్కులు చెల్లించుకుంటున్నారు. భారీగా తరలి వచ్చిన భక్తులతో ఆలయ పరిసరాలు కిక్కిరిసిపోయాయి. సుమారు 2 లక్షల మంది దీక్ష విరమణ చేసినట్టు అధికారులు తెలిపారు. కలెక్టర్ షేక్ యాస్మిన్ బాషా ఉత్సవాలను, ఏర్పాట్లను పరిశీలించారు. అధికార యంత్రాంగం అంతా ఇక్కడే ఉండి ఉత్సవాల నిర్వహణ చూస్తున్నారని ఆమె పేర్కొన్నారు. తాగునీరు, వైద్య సేవలు, పారిశుద్ధ్య నిర్వాహణపై దృష్టి పెడుతున్నామని అన్నారు. కోనేరులో నీళ్లను ఎప్పటికప్పుడూ మార్చుతున్నట్లు కలెక్టర్ షేక్ యాస్మిన్ బాషా వివరించారు. జయంతి ఉత్సవాలను జగిత్యాల జిల్లా ఎస్పీ సన్‌ప్రీత్ సింగ్ 650 మంది పోలీసులతో భద్రతను పర్యవేక్షిస్తున్నారు. భక్తులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా పటిష్ట బందోబస్తును ఏర్పాటు చేశారు. ప్రజలు కొండపైకి చేరుకునేలా నాలుగు ఆర్టీసీ బస్సులను సమకూర్చారు. శనివారం మధ్యాహ్నం వరకు రద్దీ కొనసాగనుందని అధికారులు అంచనా వేస్తున్నారు. ఈ రోజుతో కొండగట్టులో ఉత్సవాలు ముగియనున్నాయి.


















## చరిత్రలో ఈ రోజు (జూన్ 1 శనివారం)

**అంతర్జాతీయ బాలల దినోత్సవం**

**1874:** ఈస్టిండియా కంపెనీ రద్దు అమలులోకి వచ్చినది.
**1929 :** సుప్రసిద్ధ భారతీయ సినీనటి నర్గిస్ దత్ జననం. (మ. 1981)
**1930:** భారత్లో మొదటి డీలక్స్ రైలు (దక్కన్ క్వీన్) బొంబాయి – పూణేల మధ్య ప్రారంభించబడింది.
**1955:** అస్పృశ్యతను (అంటరానితనం) నేరంగా పరిగణించే చట్టం అమలులోకి వచ్చింది.
**1964:** నయాపైసా, పైసాగా మార్చబడింది.
**1964:** తెలుగు సినిమా దర్శకుడు, నటుడు, సంగీతదర్శకుడు, కథారచయిత, నిర్మాత, గాయకుడు ఎస్. వి. కృష్ణారెడ్డి జననం.
**1968:** అంధ మరియు బధిర అమెరికన్ రచయిత్రి, ఉద్యమకర్త హెలెన్ కెల్లర్ మరణం.(జ.1880)
**1975:** ఒలింపిక్ క్రీడలలో పతకం సాధించిన తొలి భారతీయ మహిళ కరణం మల్లీశ్వరి జననం.
**1996:** ఆరవ భారత రాష్ట్రపతి, నీలం సంజీవరెడ్డి మరణం (జ.1913).
**2001:** నేపాల్ రాజప్రాసాదం లో రాకుమారుడి ఊచకోత.

సేకరణ : బూట్ల సూర్య ప్రకాష్, బెజ్జంకి

## తెలుసుకుందాం

## టీవీ పెట్టగానే ముందు శబ్దం వస్తుంది ఎందుకు?

కాంతివేగం ధ్వనివేగం కన్నా అనేక రెట్లు ఎక్కువ. మరి మనం టీవీని పెట్టినప్పుడు ముందు శబ్దం వచ్చి తర్వాత బొమ్మ కనపడుతుంది ఎందుకంటే దీనికి కారణం మన ఇంట్లో ఉండే టీవీలో జరిగే ప్రక్రియ. ముందు శబ్ద, దృశ్యాన్ని టీవీ కెమెరాలు చిత్రీకరించేటప్పుడు శబ్ద సంబందిత విషయాలు కూడా ఒక మైక్రోఫోన్ సహాయంతో ఒకే కాలం లో రికార్డ్ అవుతాయి. ఆ వివరాలు దూర ప్రాంతాలకు ప్రసారమయ్యే ముందు దృశ్య, శబ్ద వివరాలను విద్యుత్ స్పందనాలుగా మారుస్తాయి. ఆ తర్వాత వాటిని విద్యుత్ అయస్కాంత తరంగాలుగా మార్చి ప్రసారం చేస్తారు. ఈ మనం టీవీ పెట్టినప్పుడు ఏంటినా గ్రహించిన విద్యుదయస్కాంత తరంగాలు టీవీలోకి వస్తాయి. టీవీ లో ఉండే పరికరాలు, విద్యుదయస్కాంత తరంగాలను విద్యుత్ స్పందనల రూపంలోకి మారుస్తాయి. టీవీలో శబ్ద, దృశ్యాలకు సంబంధించిన విషయాలకు వేర్వేరు విభాగాలు ఉంటాయి. దృశ్య విభాగాన్ని 'పిక్చర్ ట్యూబ్' (దీనిని కాథోడ్ కిరణాల ట్యూబ్ అని కూడా అంటారు) ఎలక్ట్రాన్ కిరణాల రూపంలోకి మార్చి ఆ కిరణాలను టీవీ తెరపై పడేటట్లు చేసి మనకు బొమ్మ రూపంలో కనపడేటట్లు చేస్తుంది. పిక్చర్ ట్యూబ్ నుంచి ఎలక్ట్రాన్ కిరణాలు ఆ ట్యూబ్ లో ఉండే ఫిలమెంట్ వేడైన తర్వాతే వెలువడుతాయి. అలా వేడెక్కడానికి కొంత సమయం పడుతుంది. కానీ టీవీలోని శబ్ద విభాగం శబ్ద తరంగాలను వెలువరించడానికి ఏమాత్రం సమయం పట్టదు. విద్యుత్ అయస్కాంత తరంగాలు శబ్ద విభాగాన్ని చేరీచేరక ముందే ఏ మాత్రం ఆలస్యం చేయకుండా శబ్ద తరంగాలు వెలువడతాయి. అందువల్లనే టీవీ పెట్టగానే ముందు మనం శబ్దంను వింటాము.

సేకరణ : బూట్ల సూర్య ప్రకాష్, బెజ్జంకి



## పొన్నంకు వెల్ కం చెప్పిన శ్రీనివాస్ గౌడ్

**తెలంగాణ క్యాపిటల్ న్యూస్, కరీంనగర్:** రాష్ట్ర రవాణా, బి.సి సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ అమెరికా పర్యటనను విజయవంతంగా పూర్తి చేసుకొని నేడు స్వదేశానికి వచ్చిన సందర్భంగా శనివారం తెల్లవారు జామున హైదారాబాద్ రాజీవ్ గాంధీ ఎయిర్ పోర్టుకు వెళ్లి స్వాగతం పలికి స్వదేశాగమన శుభాకాంక్షలు తెలిపారు. శాలువా పుష్పగుచ్చం అందజేశారు. కరీంనగర్ జిల్లా గౌడ సంఘం అధ్యక్షులు తాళ్లపల్లి శ్రీనివాస్ గౌడ్, గౌడ సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి మాచెర్ల అంజన్న గౌడ్, దూలం అంజన్న గౌడ్ మాజీ సర్పంచ్ చెప్యాల శ్రీనివాస్ గౌడ్, దేశిని కోటి గౌడ్, మునిగాల సుధాకర్ గౌడ్, పులి అంజన్న గౌడ్, ముద్దం తిరుపతి గౌడ్ తదితులున్నారు.

## ఆంజనేయ స్వామికి ఘనంగా ఉయ్యాల సేవ

**తెలంగాణ క్యాపిటల్ న్యూస్, బెజ్జంకి:** సిద్దిపేట జిల్లా బెజ్జంకి మండలంలోని గాగిలాపూర్ గ్రామంలోని శివాలయంలో హనుమాన్ జయంతిని పురస్కరించుకొని శనివారం ఉదయం వేళలో ఆంజనేయ స్వామివారికి పంచామృత అభిషేకం, చందన అభిషేకం, వివిధ రకాల పళ్ళతో ఆరగింపు సేవ తదితర కార్యక్రమాలు ఘనంగా కొనసాగినాయి. ఈ సందర్భంగా పలువురు హనుమాన్ ఉయల సేవను చేయడం జరిగింది. మండల, అర్ధమండల, ఏకాదశ మాల ధారణ చేసిన పలువురు హనుమాన్ భక్తులు ఇరుముడి కట్టుకొని ఆలయం చుట్టూ తిరుగుతూ , శ్రీరామ జయ రామ, జయజయ రామ అనే నినాదాలు చేస్తూ ప్రదక్షిణలు చేశారు. హనుమాన్ భక్తులు పలువురు మాల విరమణ కావిస్తుండగా వారి కాళ్లకు నీళ్లను పోసి తమ భక్తి భావాన్ని పలువురు మహిళలు భక్తులు చాటుకున్నారు. అలాగే గాగిలాపూర్ లోని ధ్యాన నిస్త్రాశ్రమంలో సైతం మండలంలోని పలువురు భక్తులు మాల విరమణను కావించుకున్నారు. అనంతరం కొందరు భక్తులు కొండగట్టు



కాళేశ్వరం తదితర దేవస్థానాల కు వెళ్లడం జరిగింది. మండల కేంద్రమైన బెజంకిలోని అంబేద్కర్ చౌరస్తాలో హనుమాన్ భక్త బృందం చే అన్నదాన కార్యక్రమం జరిగింది. పలువురు హనుమాన్ భక్తులు గ్రామస్తులు పాల్గొన్నారు.



## విత్తన, రసాయన ఎరువుల దుకాణాల్లో తనిఖీలు

**తెలంగాణ క్యాపిటల్ న్యూస్, ఇల్లంతకుంట:** మండల కేంద్రంలోని విత్తనాలు మరియు రసాయన పురుగుమందులు,ఎరువుల దుకాణాల్లో మండల వ్యవసాయశాఖాధికారి సురేష్ రెడ్డి మరియు పోలీస్ శాఖ ఆధ్వర్యంలో తనిఖీలు నిర్వహించారు.మొత్తం ఆరు దుకాణాల్లో తనిఖీలు నిర్వహించి స్టాక్ రిజిస్టర్లను పరిశీలించారు.ఈ సందర్భంగా ఏ వో మాట్లాడుతూ ఎవరయినా దుకాణాల యజమానులు నిబంధనలకు విరుద్ధంగా కల్తీ విత్తనాలు అమ్మితే కఠిన చర్యలు తప్పవని హెచ్చరించారు. అదేవిధంగా విత్తనాలను అధిక ధరలకు విక్రయించిన ,బ్లాక్ లో అమ్మిన చర్యలు తప్పవని అన్నారు. మార్కెట్ లో డిమాండ్ ఉన్న విత్తనాలను అధిక ధరల పేరుతో అమ్మితే చట్టరీత్య చర్యలు ఉంటాయని పేర్కొన్నారు, బి టి విత్తనాలు ఆయా కంపెనీలవి ఏవయినా ఒకే రకమయిన దిగుబడి వస్తాయని రైతులకు సూచించారు.రైతులు తాము కొన్న విత్తనాలకు ఖచ్చితంగా రశీదు తీసుకోవాలని అన్నారు. ఈ తనిఖీల్లో ఏ వో సురేష్ రెడ్డి తో పాటు పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

## పదో సప్లిమెంటరీ పరీక్షల ఏర్పాట్లు పూర్తి




**తెలంగాణ క్యాపిటల్ న్యూస్, సిరిసిల్ల:** ఈ నెల 3వ తేదీ నుంచి పదో తరగతి అడ్వాన్స్ సప్లిమెంటరీ పరీక్షలు నిర్వహించనున్నట్లు అదనపు కలెక్టర్ ఖీమ్యా నాయక్ తెలిపారు. పదో తరగతి అడ్వాన్స్ సప్లిమెంటరీ పరీక్షల నిర్వహణకు చేయాల్సిన ఏర్పాట్లపై వివిధ శాఖల అధికారులతో జిల్లా సమీకృత కార్యాలయాల సముదాయం లోని తన ఛాంబర్లో శనివారం సమీక్ష సమావేశం నిర్వహించారు. అనంతరం అదనపు కలెక్టర్ ఖీమ్యా నాయక్ మాట్లాడారు. ఆయా పరీక్షలకు జిల్లా నుంచి మొత్తం 120 విద్యార్థులు హాజరుకానున్నట్లు వెల్లడించారు. సిరిసిల్ల జిల్లా కేంద్రంలోని వెంకంపేట జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో కేంద్రాన్ని ఏర్పాటు చేసినట్లు వివరించారు. పరీక్షలు ఈ నెల 3 వ తేదీన మొదలై 11వ తేదీ దాకా కొనసాగనున్నట్లు తెలిపారు. ఎండా కాలం నేపథ్యంలో పరీక్ష కేంద్రం లో వైద్య సిబ్బంది అందుబాటులో ఉండాలని, ఓఆర్ఎస్ ప్యాకెట్లు, మందులు ఉండాలని సూచించారు. సమావేశంలో డీఈఓ రమేష్ కుమార్, పర్యవేక్షకులు వేణు, ఆయా శాఖల అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## అంబేద్కర్ సంఘం అధ్యక్షులుగా రాజ్ కుమార్



**తెలంగాణా క్యాపిటల్ న్యూస్, బెజ్జంకి:** అంబేద్కర్ యువజన సంఘం బెజ్జంకి మండల కేంద్రం పట్టణ అధ్యక్షులుగా కొత్త బోనగిరి రాజ్ కుమార్ ను సిద్దిపేట జిల్లా ఉపాధ్యక్షులు తాడిచెట్టు భూమయ్య మరియు కుల పెద్దల సమక్షంలో ఏకగ్రీవంగా శనివారం ఎన్నుకోవడం జరిగింది. ఉపాధ్యక్షులుగా మాంకాలి శివరాజు, ప్రధాన కార్యదర్శిగా బోనగిరి రాజయ్య, కార్యదర్శిగా రూపేష్, కోశాధికారి లింగాల శంకర్ లను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఈ కార్యక్రమంలో గ్రామ పెద్దలు, యువకులు,తదితరులు పాల్గొన్నారు.

## క్రికెట్ పోటీలు




**తెలంగాణ క్యాపిటల్ న్యూస్, రామడు గు:** రామడుగు మండల క్రికెట్ క్లబ్ ఆధ్వర్యంలో క్రికెట్ పోటీలను నిర్వహి స్తున్నట్లు ఆ సంఘం ఒక ప్రకటన విడుదల చేశారు. ఈ టోర్నీలో ఆడాలనుకునే ప్లేయర్లు 200 రూపా యలు చెల్లించి తమ పేరును జూన్ రెండవ తేదీ లోపు రిజిస్ట్రేషన్ చేసుకోవాలని అలాగే జూన్ మూడవ తేదీ వేలం కెప్టెన్, టీమ్స్ సెలెక్ట్ చేయడం జరుగుతుందని తెలిపారు. దీనికి తగిన రుసుమును అజయ్ 7036437270 నెంబర్కి గూగుల్ పే చేసుకోవాలని తెలిపారు.

## క్రికెట్ టోర్నమెంట్ ప్రారంభం

**తెలంగాణ క్యాపిటల్ న్యూస్, బెజ్జంకి:** మినీ స్టేడియంలో బెజ్జంకి ప్రీమియం లీగ్ ఆధ్వర్యంలో జరుగుతున్న టెన్నిస్ బాల్ క్రికెట్ టోర్నమెంట్ శనివారం ప్రారంభం అయింది . ఈ టోర్నమెంట్ను బ్లాక్ కాంగ్రెస్ ఉపాధ్యక్షులు లింగాల శ్రీనివాస్ హాజరై ప్రారంభించారు. వరుకోలు, రేగులపల్లి జట్ల మధ్య జరిగే మ్యాచ్కు టాస్ వేసి ప్రారంభించారు. జేరిపోతుల సునీల్, లింగాల శ్రీకాంత్, బోనగిరి అరవింద్, బండారి శ్రావణ్,సోమని సుమంత్, పొట్లపెల్లి మనోజ్, మహంకాళి బాబు పాల్గొన్నారు.



cinema




# సొగసులు వెదజల్లుతున్న మృణాల్

నటి మృణాల్ ఠాకూర్ తన అద్భుతమైన ఫ్యాషన్ ఎంపికలు మరియు కాదనలేని ఆకర్షణకు తరచుగా మెచ్చుకుంటారు. ప్రతి పబ్లిక్ అప్పియరెన్స్‌తో, ఆమె తన నిష్కళంకమైన శైలితో తన అభిమానులను ఆకర్షించగలుగుతుంది. ఇటీవల, ఆమె తన తాజా చిత్రం “ఫ్యామిలీ స్టార్” కోసం చలనచిత్ర ప్రమోషన్‌లను అలంకరించింది, క్రీమ్ టాప్ మరియు మిడి స్కర్ట్‌తో జతగా ఉన్న అందమైన క్రీమ్ లెహంగాలో సొగసును వెదజల్లుతుంది, స్టైలిష్ గ్రీన్ జుమ్‌కాస్ మరియు చిక్ హెయిర్‌స్టైల్‌తో అలంకరించబడింది, ఇది అద్భుతమైన కంటి అలంకరణతో ఉంటుంది. ఈవెంట్ నుండి అద్భుతమైన ఫోటోలు, దీపక్ చేత బంధించబడ్డాయి, ఆమె దయ మరియు సమతుల్యతను ప్రదర్శించాయి.

